నోటీసులను ఉపసంహరించుకోవాలి

తహశీల్దార్‌కు ఎంసీపీఐ నాయకుల వినతి



తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని ఇస్తున్న ఎంసీపీఐ నాయకులు

శేరిలింగంపల్లి: మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్‌నగర్ వాసులకు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం ఎంసీపీఐ(యూ) పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఎంసీపీఐ నాయకులు శేరిలింగంపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యుడు ఇస్లావత్ దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మియాపూర్ 100 సర్వే నంబర్‌లోని ముజఫర్ అహ్మద్‌నగర్‌లో 35 ఏళ్ల నుంచి ఉంటున్న వారికి మౌలిక వసతులు కల్పించాల్సింది పోయి నోటీసులు ఇవ్వడమేమిటని ఆయన ప్రశ్నించారు. నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు కూడా వినతి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంసీపీఐ నాయకులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, పల్లె మురళి, అంగడి పుష్ప, తుకారామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన కార్పొరేటర్



టీఎన్‌జీఓకాలనీలో కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్‌ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గచ్చిబౌలిలోని టీఎన్‌జీఓ కాలనీలోని తెలంగాణ ఉద్యమకారుడు విఠల్ నివాసంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్‌లో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు అంజన్‌కుమార్, స్వామిగౌడ్, ఈశ్వర్, గచ్చిబౌలి నాయకులు తిరుపతి, రాజేందర్‌యాదవ్, లక్ష్మణ్, సంపత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ సమ్మిట్

రాయదుర్గం: హెచ్‌సీయూలో ఇన్నోవేషన్ సమ్మిట్-2024 నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్(ఎఫ్ఏబీఏ) ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ పల్లు రెడ్డన్న సోమవారం తెలిపారు. ఎఫ్ఏబీఏ, సైన్స్ గురూస్, హెచ్‌సీయూ సంయుక్తంగా ఈ సమ్మిట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 3 నుంచి 18వ తేదీ వరకు 3 దశల్లో విభిన్న కార్యక్రమాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనేవారు తమ పేర్లను జూలై 25లోపు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 7989957263లో సంప్రదించాలని సూచించారు.

నూతన కార్యవర్గం

శంషాబాద్: శంషాబాద్ కూరగాయల మార్కెట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎస్.సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొనమొల్ల దేవేందర్, ఉపాధ్యక్షులుగా సంజీవరావు, కార్యదర్శిగా శివశంకర్, కోశాధికారి మేకల సిద్దులు, సలహాదారులుగా సతీష్‌రెడ్డి, ఎం.రత్నం, ఆర్.మల్లేష్, కృష్ణారెడ్డి, బుగ్గయ్య, యాదగిరి నియమితులయ్యారు. వ్యాపారులు కార్యవర్గాన్ని సన్మానించారు. మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సభ్యులు పేర్కొన్నారు.

లింగంపల్లి నుంచి అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు

మియాపూర్: లింగంపల్లి నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు మియాపూర్-2 డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీ 9 గంటలకు లింగంపల్లి నుండి బయల్దేరుతుందని తిరిగి 22వ తేదీ అరుణాచలం నుండి బయలుదేరి లింగంపల్లికి వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశం సూచించారు.

కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రికెట్ క్లబ్ కార్యనిర్వాహక కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షునిగా 6వ సారి ఏకగ్రీవంగా పట్లోళ్ల హనుమంత రెడ్డిని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా రవీందర్ గిరిని, ఉపాధ్యక్షుడిగా రాజు, జాయింట్ సెక్రటరీగా ఇషాక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సుమన్, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

కంకర క్రషర్‌లను తొలగించండి

కలెక్టర్‌కు జేఏసీ నాయకుల వినతి



మైనింగ్ అధికారికి సమస్యను వివరిస్తున్న జేఏసీ నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో ఉన్న కంకర క్రషర్‌లను తొలగించాలని, నూతన క్రషర్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ మాదారం గ్రామ జేఏసీ నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. క్రషర్‌ల వ్యతిరేక పోరాట జేఏసీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎస్పీ, మైనింగ్, పీసీబీ అధికారులకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంకర క్రషర్‌లతో మాదారం, మంత్రికుంట, కొర్లకుంట గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాయు కాలుష్యంతో పాటు అక్రమ బ్లాస్టింగ్‌లకు ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయన్నారు.

విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం జిల్లా పరిషత్ పాఠశాలలోఅమీన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నైపుణ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ 03 రీజినల్ చైర్మన్ లయన్ కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థులు రాణించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాథోడ్, అమీన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కృష్ణగౌడ్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సిద్దిరాములు, జోన్ చైర్మన్ వెంకటేశం, డిస్ట్రిక్ట్ చైర్మన్ రమణ, సభ్యులు లింగం పాల్గొన్నారు.



హఫీజ్‌పేట్ సర్వే నంబర్ 69లో వ్యర్థాలు, బండరాళ్లు వేసిన దృశ్యాలు

అటు బండరాళ్లు.. ఇటు దుకాణాలు

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలం • పట్టించుకోని రెవెన్యూ అధికారులు





సర్వే నంబర్ 69లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన దుకాణాలు

హఫీజ్‌పేట్: శేరిలింగంపల్లి మండలం హఫీజ్‌పేట్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. కొందరు ఆక్రమణలు కూడా చేపట్టారు. దీంతో సర్వేనంబరు 69లో 3.29 ఎకరాల ప్రభుత్వ భూమికిగాను ఇప్పుడు ఎకరన్నర మాత్రమే మిగిలింది. ఆ మిగిలిన ప్రభుత్వ స్థలంలో కూడా పెద్ద బండరాళ్లు, వ్యర్థాలు తీసుకొచ్చి పోస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయగా వెంటనే రెవెన్యూ అధికారులు వచ్చి ప్రభుత్వ భూమి చుట్టూ వేసిన ఇనుప రేకులను తొలగించారు. అయితే మరి కొంతమంది మాత్రం ఏకంగా ప్రభుత్వ భూమి చుట్టూ చిరు దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హఫీజ్‌పేట్ గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రభుత్వ భూమి అంటూ బోర్డు పెట్టిన దృశ్యం

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. కోట్లు విలువ చేసే భూమిని కబ్జారాయుళ్లు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో వెలిసిన దుకాణాలను తొలగించాలి. – గోపాల్, మదీనాగూడ

బండరాళ్లు తొలగించాలి



ప్రభుత్వ స్థలంలో వేస్తున్న భవన నిర్మాణ వ్యర్థాలు, బండరాళ్లను రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలి.అక్రమంగా వెలసిన దుకాణాలను కూడా తొలగించాలి. ప్రభుత్వ భూమిని పేద ప్రజల అవసరాలకు వినియోగించేలా చూడాలి.
– మల్లేష్, హఫీజ్‌పేట్

విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ అందజేత

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం ముత్తంగి ప్రభుత్వ పాఠశాలలో పార్కర్ హనీ ఫిన్ ఇండియా వారి సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్, ఆట వస్తువులను అందజేశారు. అనంతరం మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ముత్తంగి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శారద , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయదుర్గం: కేశవనగర్‌వాసి కుటుంబానికి స్థానిక నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గచ్చిబౌలి డివిజన్ కేశవనగర్‌లో తీవ్ర అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం యాకయ్య మృతి చెందారు. దీంతో స్థానిక నాయకులంతా పదివేల రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఊట్ల గ్రామానికి చెందిన మంజులవాణి నందకుమార్ అనే శివభక్తుడు సోమవారం రూ. 2.51లక్షలను విరాళంగా అందించారు. నిర్వాహకులు నందకుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై సమీక్ష



ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంను పరిశీలిస్తున్న చైర్మన్ వీరయ్య

గచ్చిబౌలి: బొటానికల్ గార్డెన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సోమవారం సమీక్షించారు. ఫారెస్ట్ కార్పొరేషన్ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ఆయనకు వివరించారు. నర్సరీలు, బీడీ ఆకులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎకో టూరిజమ్ ఈడీ రంజిత్ నాయక్, చీఫ్ జనరల్ మేనేజర్ డి వి రెడ్డి, జనరల్ మేనేజర్ డాక్టర్ జి స్కైలాబ్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ సుమన్, బొటనిస్ట్ డాక్టర్ వీర కిషోర్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సగర సంఘం నూతన కమిటీల ఎన్నిక



నూతన కమిటీలతో రాష్ట్ర సగర సంఘం ఉప్పరి శేఖర్ సాగర్ తదితరులు

గచ్చిబౌలి: రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళ, యువజన సంఘాల నూతన కమిటీలను ప్రకటించారు. సోమవారం గచ్చిబౌలిలోని సగర సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలుగా గాండ్ల స్రవంతి, ప్రధాన కార్యదర్శిగా అతినారపు విజయలక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా పావని, నిర్మల,జ్యోతి, సువర్ణ, కోశాధికారిగా సూర జయమ్మ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులుగా మర్క సురేష్, సగర, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.చంద్రశేఖర్ సగర, రాజూరి చంద్ర మోహన్, దిండి విజయ భాస్కర్, రామాంజనేయులు, కోశాధికారిగా సందుపట్ల సాయి గణేష్, సభ్యులతో కలిపి కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ ఉప్పరి మాట్లాడుతూ సమస్యల సాధనకు కలిసి కట్టుగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సగర భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మెన్ ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరి కిషన్, ముఖ్య సలహాదారులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకారమందిస్తాం

కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: తారానగర్‌లోని ప్రభుత్వ పాఠశాల పురోభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్పష్టం చేశారు. తారానగర్‌లోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా 12 ఏళ్ళు పూర్తి చేసుకున్న రాంచందర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ రాంచందర్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ వారు ఏర్పాటు చేసిన చీరలను శానిటేషన్ విభాగం మహిళలకు కార్పొరేటర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరేశంగౌడ్, కవిత, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, స్కూల్ హెచ్ఎం నాగయ్య, పవన్, లక్ష్మణ్ యాదవ్, గాయత్రి, సునీత, పాండు, లక్ష్మీ నారాయణగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శాకంబరి ఉత్సవాలు

ముగింపు వేడుకల్లో పాల్గొన్న వేలాదిమంది భక్తులు







బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ శ్రీపెద్దమ్మ ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అమ్మవారి శాకంబరి ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం ముగింపు వేడుకలకు భక్తులు వేలాదిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల కూరగాయలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతిఏటా ఆషాఢమాసంలో అమ్మవారి శాకంబరి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ మూడు రోజులు అమ్మవారు కూరగాయల దండలతో దర్శనమిచ్చారు. గర్భగుడితో పాటు ప్రాంగణమంతా బెండకాయలు, కాకర, సొర, పొట్ల, గుమ్మడికాయలు, క్యాలీఫ్లవర్, క్యాబేజీలతో పాటు ఆపిల్, పైనాపిల్, అరటిపండ్లు, ఖర్బూజ తదితర పండ్లతో అలంకరించారు. రాత్రిపూట ఆలయ పరిసరాల్లో జాతర వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ శ్రీనివాసరాజు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి.

ప్రజావాణి.. 8 వినతి పత్రాలు

హఫీజ్‌పేట్: చందానగర్ సర్కిల్- 21 కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపకమిషనర్ వంశీకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 వినతిపత్రాలు అందగా 7 టౌన్‌ప్లానింగ్‌కు, ఒకటి ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించగా ఆయా అధికారులకు సమస్యలను పరిష్కరించాలని డీసీ వంశీకృష్ణ ఆదేశించారు.

జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్- 21లో అధికారులు వివరాలు

హఫీజ్‌పేట్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముంపు ప్రాంతాలలో అత్యవసర సహాయం, శానిటేషన్ విభాగం అధికారుల వివరాలు..

ఉపకమిషనర్ వంశీకృష్ణ :	9491396877
ఏఎంసీ కృష్ణ :	9989930462
సూపరింటెండెంట్, ఏఎంసీ విజయ్ :	9676684555
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ :	9701414306
టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజ్‌కుమార్ :	9121240325
ఏఎంహెచ్ఓ డాక్టర్ కార్తీక్ :	9640030445

శానిటేషన్ విభాగం..

ఏఎంఓహెచ్ డాక్టర్ కార్తీక్ :	9154295227
శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ : 8008103629	
మాదాపూర్ డివిజన్ ఎస్ఆర్‌పి శ్రీనివాస్ రెడ్డి :	9704978583
హఫీజ్‌పేట్ డివిజన్ ఎస్ఆర్‌పి ప్రసాద్ రావు :	9949953935
హుడా కాలనీ ఎస్ఆర్‌పి గంగారెడ్డి :	7995005092
చందానగర్ డివిజన్ ఎస్ఆర్‌పి బాలజీ :	9848260371
మియాపూర్ డివిజన్ ఎస్ఆర్‌పి కనకరాజు :	9866497876

21న గురుపౌర్ణమి వేడుకలు

రాయదుర్గం: గురు పౌర్ణమి వేడుకలను ఈనెల 21వ తేదీన టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహక కమిటీ ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు బాబాకు కాగడ హారతితో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం 7 నుంచి 8 గంటల వరకు గణపతి, దత్తాత్రేయస్వామి, షిర్డీ సాయిబాబాకు పంచామృతాభిషేకం ఉంటాయన్నారు. సాయంత్రం 4 గంటలకు పల్లకి సేవ (నగర సంకీర్తన). 6.15 గంటలకు సంధ్యా హారతి, 5 నుంచి 9 గంటలవరకు ప్రత్యేక భజన కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు సాయిబాబాకు శేజ్ హారతితో వేడుకలు ముగుస్తాయన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు



ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారమని, మరింత అభివృద్ధి చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నేశ్వర రావు, రత్నారావు, బొప్పన మధు, కట్టా శ్రీనివాస్, మురళి, ప్రభాకర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చండీహోమం



హఫీజ్‌పేట్: వారాహి నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం చందానగర్ గంగారంలోని అయ్యప్పస్వామి ఆలయంలో చండీహోమం వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. హోమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు.

దైవ చింతనతో ప్రశాంతత

మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని జగన్నాథ స్వామి ఆలయంలో సోమవారం జగన్నాథ రథయాత్ర ముగింపు పూజా కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీకాంత్‌గౌడ్‌కు జగన్నాథస్వామి వారి చిత్రపటాలని బహూకరించి, సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌కే యువసేన సభ్యులు ధనరాజ్ ,నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భెల్‌ను సందర్శించిన షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్



మొక్క నాటుతున్న జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, భెల్ అధికారులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ పరిశ్రమను సోమవారం షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సందర్శించారని భెల్ యాజమాన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. భెల్ ఈడి కె.పి.రాజా, జీఎం హెచ్‌ఆర్ శ్రీనివాస్‌రావు హుస్సేన్‌కు స్వాగతం పలికారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్‌తో ఘన స్వాగతం పలికారు. ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. అనంతరం భెల్ యాజమాన్యం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.